క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న అడుపపల్లి వాసులు

పెగడపల్లి: మండలంలోని శాలపల్లి శివారు గ్రామం అడుపపల్లిలో సమస్యలు పరిష్కరించాలని గురువారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. శాలపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో విద్యుత్ లైట్ల ఏర్పాటు, అడుపపల్లి నుంచి శాలపల్లి బ్రిడ్జి, రంగదామునిపల్లి నుంచి అడుపపల్లి రహదారి మరమ్మతు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా విప్ సానుకూలంగా స్పందించి సాధ్యమైన మేరకు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాయకులు పూసల తిరుపతి, అడుప తిరుపతి, బొడ్డు రమేశ్, లింగయ్య, సురేశ్, జలపతి, చంద్రయ్య, నవీన్ ఉన్నారు.

హోమియో వైద్యంతో ప్రయోజనం



డాక్టర్ శ్యామూల్ హానిమన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిబ్బంది

పెగడపల్లి: తక్కువ ఖర్చుతో హోమియోపతి వైద్యం అందించడంలో డాక్టర్ శ్యామూల్ హానిమన్ ఎంతో కృషి చేశారని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివకుమార్ అన్నారు. మండలంలోని బతికపల్లి హోమియోపతి ఆసుపత్రిలో గురువారం ప్రపంచ హోమియోపతి దినోత్సవం నిర్వహించి డాక్టర్ శ్యామూల్ హానిమన్ చిత్రపటానికి నివాళులర్పించారు. డాక్టర్ వినయకుమారి, హెల్త్ సూర్‌వైజర్ శోభ, ఫార్మాసిస్ట్ శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె నోటీస్



సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

బుగ్గారం: సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్మికులు గురువారం ధర్మపురి, బుగ్గారం ఎంపీడీవో కార్యాలయాల్లో సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పంచాయితీల్లో పనిచేస్తున్న కార్మికులను మల్టీపర్పస్ విధానం నుంచి మినహాయించాలని పేర్కొన్నారు. వేతనాలు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చుకునే క్రమంలో ఈనెల 19 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. శాతాల్ల రాజేందర్, రడపాక శంకరయ్య, బేర సంతోష్, కేతి అంజన్న, బెక్కం లక్ష్మి, న్యాతరి రాజయ్య, భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిల్ట్ తొలగింపు

సాక్షి స్పందన

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మురికి కాల్వల్లో సిల్ట్ తీయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని 'సాక్షి'లో 'పూడిక తీయరు.. దుర్గంధం ఆగదు' శీర్షిక ప్రచురితమైంది. ఈ కథనానికి గురువారం మున్సిపల్ అధికారులు స్పందించారు. మురికి కాల్వల్లో సిల్ట్ తొలగించారు.

వంట గ్యాస్ ధర తగ్గించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

కోరుట్ల: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.తిరుపతినాయక్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని, కానీ కేంద్రం వంట గ్యాస్ ధర రూ.50 ఎందుకు పెంచిందో తెలియడం లేదన్నారు. పెంచిన ధర తగ్గించాలని లేకుంటే ఆందోళన చేస్తామన్నారు. నాయకులు మహిపాల్ నాయక్, కుంచ శంకర్, ఇబ్రహీం, రజియా సుల్తానా, బాబురావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మెట్‌పల్లి: పట్టణంలోని బోయవాడ, బంటుపేట, బాలకృష్ణనగర్, దుబ్బవాడ, కూరగాయల మార్కెట్, ఎస్సారెస్పీ క్యాంపు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవి తెలిపారు. టీచర్స్ కాలనీ, ఐపీ కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఆలయ ప్రతిష్ఠాపన





కోరుట్ల: పట్టణంలోని వేములవాడ రోడ్డులో నిర్మించిన హనుమాన్ ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. మహిళలు సామూహిక పూజల్లో పాల్గొన్నారు. దీపోత్సవం నిర్వహించారు.



శోభాయాత్ర



మల్లాపూర్: మండల కేంద్రంలో గురువారం హనుమాన్ దీక్షాపరుల ఇరుముడి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చి ఆలయంలో పూజలు చేశారు.

గాయత్రి బ్యాంకు సేవలు అభినందనీయం



చెక్కు అందజేస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాలజోన్: జిల్లా కేంద్రంగా ప్రారంభమైన గాయత్రి బ్యాంకు ఇతర రాష్ట్రాలకు విస్తరించడం అభినందనీయమని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం బ్యాంక్‌లో వినియోగదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గాయత్రి బ్యాంకు అంచలంచెలుగా అభివృద్ధి చెంది, ఈ ఏడాది రూ.100 కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంతో గాయత్రి బ్యాంకు ముందంజలో ఉందన్నారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంకుమార్, బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్, జీఎం శ్రీలత, జిల్లా సహకార శాఖ సూపరింటెండెంట్ సుజాత పాల్గొన్నారు.

నియామకం



రాజశేఖర్

కోరుట్ల/కోరుట్లటౌన్: అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా ఉప గవర్నర్‌గా కోరుట్ల పట్టణానికి చెందిన అల్లె కటుకం రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఈ మేరకు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అల్లె బాల గంగాధరశాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు రాజేంద్రప్రసాద్, నాగేశ్వర్‌రావు, ధరందీప్, గజానందం, ఎల్లారెడ్డి, శంకర్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీహరి, మల్లికార్జున్ తదితరులు అభినందించారు.

వరంగల్ బహిరంగ సభకు తరలిరావాలి



మాట్లాడుతున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత

జగిత్యాలరూరల్: బీఆర్ఎస్ పార్టీ పేదల కోసమే పనిచేస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేశారని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్‌లో మాట్లాడారు. ఈ నెల 27న చలో వరంగల్ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలిరావాలన్నారు. రాష్ట్రాన్ని నడిపించలేని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, నాయకులు గంగారెడ్డి, కమలాకర్‌రావు, రాజన్న, తిరుపతి, శ్రీనివాస్, పోచమల్లయ్య, మహేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం అధ్యక్షుడిగా..



శ్రీనివాస్

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామ శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడిగా భూష ణవేణి శ్రీనివాస్ యాదవ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు నేతుల సోమయ్యయాదవ్, కోశాధికారి పంచతీ గంగాధర్ యాదవ్, కార్యదర్శి మామిడి గంగాధర్‌యాదవ్, సలహాదారులు నేతుల రాజేందర్‌యాదవ్, కొక్కెర చంద్రశేఖర్‌యాదవ్, సహాయ కార్యదర్శిగా భూషణవేణి రాజశేఖర్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



జగిత్యాలరూరల్: చిన్నారుకు అన్నప్రాసన చేయిస్తున్న సూపర్‌వైజర్ రాజశ్రీ



పెగడపల్లి: అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ మహేశ్వరి

జగిత్యాలరూరల్/మల్లాపూర్/కథలాపూర్/రాయికల్/ పెగడపల్లి/మల్యాల/సారంగాపూర్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, రెండేళ్లలోపు చిన్నారుల ఎత్తు, బరువు తీసి గ్రోతింగ్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. మెడికల్ ఆఫీసర్ సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. మల్లాపూర్ మండలం సంగెం-శ్రీరాంపూర్‌లో నిర్వహించిన కార్యమంలో సీడీపీవో మణెమ్మ, సూపర్‌వైజర్ శంకరమ్మ పాల్గొన్నారు. కథలాపూర్ మండలం తాండ్ర్యాల, తక్కళ్లపెల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ హైమాది బేగం తదితరులు పాల్గొన్నారు. రాయికల్ మండలం రామాజీపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీవో మమత, సూపర్వైజర్ పద్మావతి, డాక్టర్ రేవతి పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, మల్యాల మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు సంతోషిణి, రాణి, స్వప్న, పద్మ, బీర్‌పూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ శైలజ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా మహేశ్



నూతన కమిటీ

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి గౌడ సంఘం అధ్యక్షుడిగా భైరవేణి మహేశ్, ఉపాధ్యక్షుడిగా కైరి మధు ఎన్నికయ్యారు. గురువారం సంఘ భవనంలో ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

మెట్‌పల్లి: పట్టణంలోని కాశీబాగ్, గోల్ హనుమాన్ ఆలయాల్లో గురువారం మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాల పరిసరాలను శుభ్రం చేశారు. పనులను పరిశీలించిన కమిషనర్ మోహన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు.

రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు



ఊట్‌పెల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బాపురెడ్డి

కథలాపూర్: రైతుల కోసమే సహకార సంఘాల ద్వారా గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పేర్కొన్నారు. గురువారం కథలాపూర్ మండలం చింతకుంట, పెగ్గెర్ల, ఊట్‌పెల్లి, రాజారాంతండా గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ అనుమతి ఉన్న కేంద్రాల్లో వరిధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, డైరెక్టర్లు కారపు గంగాధర్, వంగ మహేశ్, వాకిటి రాజారెడ్డి, చెల్లపెల్లి అంజయ్య, ఏజీబీ మహేందర్, ముదాం శేఖర్, ఏజీబీ గణేశ్ పాల్గొన్నారు.

కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ

కథలాపూర్‌లోని సెర్ప్ కార్యాలయంలో గురువారం మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఏపీఎం నరహరి, సీసీలు పాల్గొన్నారు.

రేపటి నుంచి భీమేశ్వరస్వామి జాతర



ముస్తాబైన భీమేశ్వరస్వామి ఆలయం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలోని శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో శనివారం నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆలయంతో పాటు రథాన్ని రంగులతో ముస్తాబు చేశారు. ఈనెల 12న సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం, 13న ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి ఒడిబియ్యం సమర్పణ, అన్నదాన కార్యక్రమం, 14న ఉదయం రథోత్సవం నిర్వహించనున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

పెద్దమ్మతల్లి జాతర..

జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో ఈనెల 12 నుంచి 14 వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

సంక్షిప్త వార్తలు

అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

ఇబ్రహీంపట్నం: అంబేడ్కర్ జయంతిని ఈ నెల 14న ఘనంగా నిర్వహించాలని గురువారం ఎంపీడీవో చంద్రశేఖర్‌కు అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు వినతిపతరం అందజేశారు. మండలంలోని ప్రతీ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించేలా అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

మేడిపల్లి: డా.విశారదన్ మహరాజ్ 'మా భూమి రథయాత్ర' సందర్భంగా మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

అక్రమ నియామకంపై ఫిర్యాదు

జగిత్యాల: జగిత్యాల మున్సిపాలిటీలోని ఇంజినీరింగ్ సెక్షన్ వాటర్ సప్లై విభాగంలో కౌన్సిల్ అనుమతి లేకుండా గతంలో అక్రమ నియామకాలు చేపట్టారని మాజీ కౌన్సిలర్ జయశ్రీ గురువారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. వాటిపై విచారణ జరపాలని కోరారు. కాగా, ఈ అంశంపై ఆదేశాలు రావడంతో విచారణ చేపట్టినట్లు తెలిసింది.

విద్యారంగాన్ని కాపాడుకోవాలి

వెల్గటూర్ : ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. పైడిపెల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం తులసి ఆగమయ్య ముద్రించిన ముందస్తు బడిబాట కరపత్రాన్ని గురువారం ఎంపీడీవో, ఎంఈవో బోనగిరి ప్రభాకర్ ఆవిష్కరించారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన

పెగడపల్లి: మండలంలోని ఆరవెల్లి గ్రామంలో గురువారం రైతులకు ఆయిల్‌పాం సాగుపై అవగాహన కల్పించారు. సన్న, చిన్నకారు రైతులకు రాయితీపై అందిస్తున్న పథకాలు, తదితర అంశాలపై హెచ్‌వో స్వాతి వివరించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రానికి చెందిన న్యాయవాది కంతి మోహన్‌రెడ్డి ఇటీవల మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పసునూరి శ్రీనివాస్ ఎన్నిక కాగా, వీరిద్దరిని గురువారం ఇబ్రహీంపటణంలో గ్రామస్తులు సన్మానించారు.

దీక్షాపరులకు పండ్లు, నీళ్లు పంపిణీ

కోరుట్ల: కొండగట్టుకు పాదయాత్రగా వెళ్తున్న దీక్షాపరులకు పట్టణంలోని ఆదర్శనగర్ సంయుక్త ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పండ్లు, నీళ్లు పంపిణీ చేశారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్: హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి సారంగాపూర్ మీదుగా కొండగట్టుకు పాదయాత్రగా, వాహనాల్లో వెళ్తున్న హనుమాన్ భక్తులకు దీక్షాపరులు పళ్లు, మజ్జిగ, చల్లని తాగునీరు అందిస్తున్నారు. హనుమాన్ జయంతి వరకు అందజేస్తామని పేర్కొన్నారు.

13న ధర్నా

మెట్‌పల్లి: వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ఈ నెల 13న కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి ముస్లింలు తరలి రావాలని మర్కజీ ఇంతేజామి కమిటీ మాజీ అధ్యక్షుడు ఖుత్బూద్దీన్‌పాషా కోరారు.

సారా రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు

రాయికల్: మండలంలోని తాట్లావాయి, వస్తాపూర్ గ్రామాల నుంచి నాటు సారా రవాణా చేస్తున్న బానోతు శ్రీను, గుగులోత్ వెంకటేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రాజేందర్ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని గురువారం సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.10,180 నగదు, 5 ఫోన్లు స్వాధీనం చేసుకుని రూరల్ పోలీసులకు అప్పగించారు. దాడుల్లో సీసీఎస్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రవీందర్ పాల్గొన్నారు.

గంజాయి విక్రేత పట్టివేత

జగిత్యాల క్రైం: జగిత్యాల శివారు టీఆర్‌నగర్‌లో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు గురువారం సీసీఎస్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఎండీ.యాసిన్ ఇంట్లో తనిఖీలు చేయగా.. 145 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయితోపాటు నిందితుడిని రూరల్ పోలీసులకు అప్పగించారు. తనిఖీల్లో హెడ్‌కానిస్టేబల్ రమేశ్, కానిస్టేబుళ్లు వినోద్‌కుమార్, రమేశ్ ఉన్నారు.

కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి

రాయికల్: పట్టణంలోని గోనె నర్సయ్యకు చెందిన గొర్రెల మందపై బుధవారం అర్ధరాత్రి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో 12 గొర్లు మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ.1.20లక్షల వరకు ఉంటుందని బాధిత రైతు నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. మండల పశువైద్యాధికారి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, యాదవ సంఘ నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నర్సయ్యకు భరోసా కల్పించారు.



కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట, కథలాపూర్ గ్రామాల మధ్య రాళ్లవాగు ప్రాజెక్ట్ కుడి కాలువకు 20 రోజుల క్రితం ఉపాధి కూలీలతో మరమ్మతు చేయించారు. కానీ నీటిపారుదలశాఖ అధికారులు మాత్రం రాళ్లవాగు ప్రాజెక్టు నుంచి నీటిని వదలడంలేదని రైతులు తెలిపారు. కాలువ ద్వారా కనీసం వారం రోజులు చివరి ఆయకట్టు వరకు నీటిని వదిలితే భూగర్భజలాలు పెరుగుతాయని, తాగు, సాగునీటికి సమస్య ఉండదని ప్రజలు పేర్కొంటున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:
ప్రశాంత్, నీటిపారుదలశాఖ డీఈ, వేములవాడ, సెల్: 80740 92371

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

రాజ్యాంగం అత్యంత పవిత్రమైనది



అయిలాపూర్‌లో మాట్లాడుతున్న నర్సింగరావు

కోరుట్లరూరల్/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/మేడిపల్లి: రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదని, గాంధీ, అంబేడ్కర్ చరిత్రను నవతరానికి గుర్తు చేసేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ కోరుట్ల సెగ్మెంట్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్, ధర్మారం గ్రామాల్లో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మల్లాపూర్ మండలం మొగిలిపేటలో పలు కాలనీల్లో పాదయాత్ర చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండలంలో వర్షకొండ నుంచి కొమటికొండాపూర్ వరకు మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఉమ్మడి మేడిపల్లి మండలం కొండాపూర్, రాజలింగంపేట, రత్నాలపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమాల్లో కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్‌లు అంజిరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు కొంతం రాజం, పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దుదిగాం గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, నాయకులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గావ్ చలో.. బస్తీ చలో



మాట్లాడుతున్న మారుతి

కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కష్టపడాలన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకులు రాజేశ్, కమలాకర్, మహేశ్, విష్ణు, వెంకటేశ్, శ్రీహరి, శివ పాల్గొన్నారు.

అధికారంలోకి రావడమే ధ్యేయంగా పనిచేయాలి

బుగ్గారం: రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడమే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ నాయకులు సూచించారు. పార్టీ ఆవిర్భావ వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని సిరికొండలో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో మెడవేణి శ్రీధర్, బండారి లక్ష్మణ్, పంచిత ధర్మరాజు, కేతిరెడ్డి రవీందర్, నక్క రాజు, ఆకుల రాజుకుమార్, పల్లికొండ అనిల్, పెరుక తిరుపతి, చిట్ల సునీల్, బండారు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.